చెదలు

ఉదయం—

ఎనిమిది గంటల వేళ ప్రిన్సిపాల్ యోగి గారిల్లు నిశ్శబ్దంగా శవన్ని వంపించేసిన ఇల్లులా బావురుమంటూ ఉంది. విశాలమైన వరండాలో ఒక మూల స్తంభం ప్రక్కన చలికి వణికిపోతున్న గజ్జికుక్కలా ముడుకులో బుర్ర దూర్చేసుకుని ప్రిన్సిపాలు గారి రాకకోసం ఎదురు చూస్తూ కూచున్నాడు నర్సింహమూర్తి.

''ఎవరోయ్...'' డైలీ పేపరుతో మాత్రధారుల్లా ప్రవేశించారు ప్రిన్సిపాలు గారు.

''నే...నేనండి...నర్సింహమూర్తిని ..... బి. ఏ. పైనలియరండి ...'' లేచి నిలబడి వినయంగా నమస్కారం చేసి, చేతులు కట్టుకుని నిలబడ్డాడు నర్సింహమూర్తి.

''అవునోయ్...ఎందు కొచ్చినట్టూ....'' ప్రిన్సిపాల్‌గారు 'ఇతను ఎందుకొచ్చి వుంటాడా' అని మనసులో ఆలోచించుకుంటూ, అమాయకంగా మొహంపెట్టి వినయంగానిలబడ్డ అతని భవిష్యత్తుతయారానికి మూర్తీభవించి 'నీలాంటివాడు ఈ దేశానికి ఒకడుంటే చాలని బయటకనబడకుండా మనసులో అనుకుని 'నువ్వు కుర్రవాడ్వి గున్నావోయ్' అని అన్నారు.

''అయ్. నేను మంచాడ్నేనండి .... మరేమోనండి ... ఆ రోజు జ్ఞాపకముందాండి.''

ఏ రోజో ఏమిటో తెలీక తికమకపడి 'ఏరోజోయ్! ఏమిటోయ్' అన్నట్టుగా మొహంపెట్టి 'ఏంటి చెప్పు' అని నవ్వుతూ అన్నారు.

''మరేం చేస్తున్నానండి ... ఆరోజు బుద్ధిలేని వెధవ అందరూ మీమీద రాళ్ళు విసురుతున్నప్పుడు...నిమ్మల్ని రక్షించి దెబ్బలు తిన్నాది...నేనేనండి'' అని ఆరోజు విషయం జ్ఞాపకం చేశాడు.

''నువ్వేనన్నమాట శతకోపం శిష్యుడివి''. తంపూసిమాట్లాడ్డం మొదలెట్టాడు నర్సింహమూర్తి.

''నిన్న ఎంధ్యాహ్నం క్లాసుకి ఇరవై నిముషాలు లేటుగా వెళ్ళానండి .... ఆ విక్రమార్కుడు క్లాసులోకి నన్ను ఎంటరీ చెయ్యలేదండీ'' కతేంటో అర్థం కాలేదు ప్రిన్సిపాల్‌కి.విక్రమార్కుడెవరో అసలర్థం కాక ''విక్రమార్కు డెవడోయ్'' అని అడిగారు.

''అదేనండి...రంగాదారి మాస్టారు..''

''రంగాదారా...అతే...చెప్పు'' ఆత్రుతగా అన్నారు ప్రిన్సిపాలుగారు.

నర్సింహమూర్తి చెప్పసాగేడు—

''క్లాసులోకి ఎంటరీ చెయ్యకుండా తరిమేస్తే తగిలేసేడు. పోతే పోయింది పాటం...జాన్‌దేవ్. కానీ సార్...నన్ను అందరిముందూ నిలబెట్టేసి....నాగురించి చిన్నాన్నే వున్నాడు.

ఒక్కసారి ప్రిన్సిపాలు ఆలోచనలోంచి విడివడి, 'అయితే ఈ విషయాలు ఎవరు చెప్పమన్నారు!' అని అడిగారు.

''శతుకోపం గారండి'' బుద్ధిగా సమాధానం చెప్పాడు నర్సింహమూర్తి. మళ్ళీ ఆతనే అన్నాడు.

''ఈ విషయాలే కాదండి.... ఇంకో విషయం కూడా చెప్పమన్నారండి.''

''ఏమది.''

''మొన్నో, అటు మొన్నో బాల్లో కలిసినప్పుడు ఆయన మీతో చెప్పార్టకదండి.... మళ్ళీ ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను...'' అని కొంచెం సేపాగి, శేషయ్యగారి కళ్ళవేపు చూసి మళ్ళీ చెప్పడం ప్రారంభించాడు నర్సింహమూర్తి.

''ఎలాగూ ఈ సంవత్సరం స్టూడెంట్ ఎంక్వన్సు లేవుకదండీ. నన్ను గనక మీరు స్టూడెంట్ సెక్రటేరియట్ చేస్తే... బాగుంటుందని నా అభిప్రాయం...అదే నాక...అటుపిమ్మట మీమీద ఎవరైనా రాళ్ళు రువ్వినా, చెప్పులిసిరినా... వాటి బారినుండి మీకు రక్షణ కల్పించే భారం నాది...'' ఉన్మాదం ఆపి, ప్రిన్సిపాలు గారి వేపు చాతకి సర్టిలా చూస్తూ నిల్చున్నాడు నర్సింహమూర్తి.

ఏమాలోచించాలో, ఏమో...ప్రిన్సిపాలు గారు... చాలాసేపు దీర్ఘాలోచనులై చివరగా ''ఆల్‌రైట్...నువ్వెళ్ళొచ్చు'' అన్నారు.

ఆ విషయం ఆలోచించమని మరోసారి చెప్పి, అమాయకంగా ముఖంపెట్టి 'సెల్యూట్' కొట్టి గుమ్మ మెట్టు దిగిపోయాడు నర్సింహమూర్తి.

—ఇది జరిగిన రెండు రోజుల్నాడు.

ఎదరెందరి తలల్నో మార్చేసిన ప్రిన్సిపాల్‌గారికి ఈ విషయమేం అర్థం కావటం లేదు. దానిక్కారణం తన కాలేజీలో చెదలా పట్టేసిన రాజకీయాలే. ఆ రాజకీయాల ఆలోచన్ల వలయాల్లో పడిపోయి చాలాసేపు అయోమయంగా కూర్చుండిపోయిన ప్రిన్సిపాల్ గారికి కొలంబస్ చేసిన అభివందనాలు రెండూ అందలేదు. మూడోసారి మగతలోంచి మేల్కొని 'నమస్కారం' స్వీకరించి 'ఎవరన్నట్టు' చూసారు

''నా పేరు కొలంబస్ అని అంటారండి...మీ కాలేజీలో బి. కామ్...చదువుతున్నాను..'' తన్ను తాను పరిచయం చేసుకున్నాడు కొలంబస్.

''కొలంబసా...ఆదేం పేరోయ్...ఎర్రగా బుర్రగా వున్నావ్... మావాడివనుకున్నాను.. అసలు కథేంటి...ఎందుకొచ్చావ్... నేగిరం చెప్పు.''

''డైరక్ట్ ఎగ్జామ్‌కి పోతున్నాను ... క్షమించండి...ఈసారి కాలేజీలో ఎంక్వన్సు లేవుగదండీ...అందుకని... సెక్రటేరియేట్ నామినేట్ చెయ్యాల్సిందండీ... నన్ను గనక మీరు ఆ పదవికి నామినేట్ చేస్తే...మీరు చేసిన ఆ ఒక్క ఉపకారంవల్లా.... నేను మీకు చాలా ఉపకారాలు చేసిపెట్టగలనండి.. ఇంకా నా గురించి బాగా చెప్పాలంటే... నేను మినిస్టరుగారికి స్వయంగా మేనల్లుణ్ణండి...'' అని చెప్పి కాలరు సర్దుకుని నిటారుగా నిలబడ్డాడు కొలంబస్.

కొలంబస్ చెప్పిందంతా విని... వాలు కుర్చీలో పూర్తిగా చేరగిలబడి చాలాసేపు ఆలోచించిన మీదట 'అలాగా' అని అన గలిగారు ప్రిన్సిపాలుగారు.

ఆ తర్వాత—

''చూడబ్బాయ్... మినిస్టరైనా, మేస్టరైనా నా దృష్టిలో అంతా ఒకటే. నా గురించి నీకింకా బాగా తెలిసట్టుంది... ఈ దేశంలో కొద్దిమంది మంచివాళ్ళల్లో నేనూ ఒకణ్ణని నీవు తెల్సుకోవడం మంచిది'' అని ఆగి—

''చదువూ సంధ్యలూ మానేసి, అప్టరాల్ కాలేజీ సెక్రటరీ పదవికోసం ఎంతో విలువైన కాలాన్ని అనవసరంగా వెచ్చిస్తున్న నీలాంటి వాళ్ళని చూస్తుంటే జాలేస్తుంది నాకు. రాజకీయాలనేవి ఇరాంటూలాయి... రేపు పోతాయి...కానీ చదువు... అది శాశ్వతమైంది...అదీ ఇరాటలాటి కాలేజీలో నువ్వు చదవటం లేదు... ఇది అల్లాటప్పా కాలేజీకాదు...చదువుల తల్లి పున్నెములు పాలవెల్లువలు పుక్కిలించిన నేల అది... అంచేత చూడబ్బాయ్...నేనో కాలేజీ ప్రిన్సిపాలుగా కాదు...విద్యా వివేకం గల మనిషిగా చెప్తున్నాను...నువ్వు బ్రిలియంట్ స్టూడెంట్‌వట. నే విన్నాను...అలాంటి వాడివి ఈ చెదల్లో చెదపురుగుగా మిగలడం నా కిష్టం లేదు...అంచేత పీటీ జోలికి రాక...చదువుకో...యూనివర్సిటీ ఫస్టుగా రా...నీకూ...కాలేజీకి పేరు. నీ జీవితంలో కూడా నువ్వు బాగుపడగలవు...'' వాగ్ధాటి ఆపి కొలంబస్ వేపు చూసి మళ్ళీ చెప్పడం ప్రారంభించారు ప్రిన్సిపాలుగారు.

''ఇదంతానువ్వు పైకి రావడానికిష్టం లేక చెబుతున్నాననుకునేవ్....అదికాదు.... నువ్వే కులంవాడివైనా, ఏ జాతివాడివైనా అది నా కక్కర్లేదు...నా కాలేజీలో నువ్వు చదువుతున్నావు కాబట్టి...కాస్ట్ ఫీలింగ్ నాకుందని ఒ 'బేడ్‌టాక్' జవంలో ఉంది. అబద్ధమని రుజువు చెయ్యడానికే...ఇదంతా నీకు చెప్పేది తెల్సిందా...అంచేత...నామాట విని, వీటిని వదిలి...బుద్ధిగా చదువుకో... పైకొస్తావ్...పనికొస్తావ్...'అని చెప్పారు ప్రిన్సిపాలుగారు.

తనకి ఇంత ఉపన్యాసం ఇవ్వడంలో ఏదో ఆంతర్యం వుంటుందని...అది ఏవిటయి వుంటుందో తెలీక...ఆలోచిస్తూ ప్రిన్సిపాలుగారి ఇంటి మెట్లు దిగాడు కొలంబస్.

—కాలేజీ ఒకటే సందడిగా వుంది. ఎక్కడ చూసినా విద్యార్థుల గుంపులు గుంపులు...అందరి నోట్లోనూ నలుగుతున్న వూహాగానాలు. ఇవేవీ పట్టనట్టుగా కొంతమంది విద్యార్థులు, మర్రిచెట్టు నీడలో సిగరెట్లుకాల్చుకుంటూకూర్చుంటే కొంతమంది విద్యార్థినులు అశోక వృక్షాల క్రింది మట్టిలో గుడులు కడుతూ సరదాగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

నర్సింహమూర్తి, అతని హిత మిత్రబృందం, కొలంబస్ అతని అన్నవర్గం, ఇంకా ఎటూ చేరని పార్టీలు....ఇండిపెండెంటు...వాళ్ళకు మద్దతు ప్రకటించే లెక్చరర్లు, అందులో పార్టీలు, అంతరితోటి కాలేజీ చాలా ఆత్రంగా వుంది.

ప్రిన్సిపాలుగారి గదిముందు చాలా మంది జనం పోగయ్యేరు. సన్నగా పీలగా వుండే మహమ్మద్ ప్యూను, వాళ్ళందర్నీ దూరంగా వుంచలేక శతవిధాలా ప్రయత్నం చేస్తున్నాడు.

—గదిలోకి విరివిగా కాఫీలు, టిఫిన్లు సరసరా అవుతూనే వున్నాయి.

ఇంకా ఎవరో తేలలేదు!

ప్రిన్సిపాలుగారు లెక్చరర్స్‌తో కొంతసేపు సంప్రదించారు. ఎవరి అభిప్రాయాలు వాళ్ళు చెప్పి దొంగల నాయకుల్లా బయట కొస్తున్నారు ఒక్కొక్క లెక్చరరూను.

పరిస్థితి ఎలా వుంటుందో, తనని గనక నామినేట్ చెయ్యకపోతే రేపన్నించి కాలేజీలో ఎలా మొహం ఎత్తుకుని తిరగాలో అర్థం కాక దుఃఖాన్ని కళ్ళల్లోను...బుగ్గల్లోనూ నింపుకుని ఆత్రతగా ఎదురు చూస్తున్నారు నర్సింహమూర్తి, కొలంబస్‌లు ఎవరి మట్టుకు వారు.

అలా అందరూ సముద్రపుటలల్లా పొంగిపోతూ, క్రుంగిపోతున్న సమయాన.

ఆ వార్త అందర్నీ ఆశ్చరపరిచింది. అన్ని వర్గాల్నీ క్రుంగదీసింది...ఎవరికీ ఏవీ అర్థంకాక ఎవరి గురువుగార్ల దగ్గరకు వారు పరుగెత్తారు.

''ఏవిటిది...ఏవిలా జరిగింది...ఇంతకీ వాడెవడూ...'' ప్రశ్నల, సందేహాల పరంపర నర్సింహమూర్తి,కొలంబస్‌లుగుడ్డుల్లా మొహాలు వేలాడేసుకుని కూచున్నారు.

''సెక్రటేరీగా నామినేట్ చేసిన ఆ కుర్రాడి పేరుసుబ్రమణ్యమట. ప్రిన్సిపాలు గారికి, వీడ్ దూరపు బంధుత్వం కూడా వుందట. అతన్తో...''

''నిజమా.''

''ఏవోయ్ ప్రిన్సిపాలూ...ఒక్కొక్కప్పుడు నీ తెలివితేటలు అమోఘమోయ్...'' అని అంత పెద్ద సమస్యను ఏవీ కానట్టు గోటితో తేల్చేసిన తన ప్రతిభకు తనే ఆశ్చర్యపోయారు ప్రిన్సిపాలుగారు.

స్టేజిలు మీద ఎన్ని కబుర్లు చెప్పినా ఆ కబుర్లన్నీ వుత్తి పోరంబోకు కబుర్లే అన్నట్టుగా, తనతోపాటు, లోకాన్ని కూడా ఉద్ధరించినట్టుగా కుల మత రహిత విజ్ఞాన సిద్ధాలైన కాలేజీల్లో, ఆ రాజకీయాల చెదను ఆవలీలగా తుడిచిపెట్టేసినట్టుగా ముఖంపెట్టి, బ్రహ్మానంద భరితులయారు గౌరవనీయులైన ప్రిన్సిపాలు గారు.

-దాట్ల నారాయణ మూర్తిరాజు



హైదరాబాదు రాష్ట్రపతినిలయంలో ఇటీవల కొన్నాళ్ళు గడిపిన రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డి, మనమడు రమణ — మా ఫొటోగ్రాఫరతో

అశ్లీలం

ఆర్యా!

ఆంధ్రప్రభ అక్టోబరు 23 ఆదివారం సంచికలో ప్రచురింపబడిన శ్రీ పోతుకూచి సాంబశివరావు గారి కథ ''సామాన్యుని సమాధి'' చదివి ఈ లేఖ వ్రాస్తున్నాను. కథ సంగతి ఎట్లున్నా కథనం అశ్లీలంగా, జుగుప్స కలిగించేదిగా ఉంది. ఉదాహరణకు ఈ వాక్యాలు చూడండి: ''గాడ పరిష్వంగంలో విగ్రహం నీడలో మత్తులో తేలుతూ మైమరిచారు. వారిద్దరూ కొద్దిసేపు. వీధి విలాసిని చేతిలో రెండు రూపాయలు ఇంగుచుపన్నాయి. వీధి రౌడీ లుంగీ దులుపుకుని 'టా -' అంటూ నిష్క్రమించాడు'. ఈ రచన చదకబారు సెక్సు రచనకేం తీసిపోదు.

—లింగంపల్లి రామచంద్ర
ఆలేరు

గొంతులో అస్వస్థతా, దగ్గునుంచి వెంటనే ఉపశమనం
వీకా సిరప్
దగ్గు బిళ్ళలు

సుభాషిత రత్నావళి

నసీదన పిధర్మేషు
మనోధర్మే నివేశయేత్,
అధాకార్మణాం పాపానా
మాలుపశ్యని విపర్యయమ్

కాను నమ్మిన ధర్మాన్ని పాటించడం వల్ల కష్టాలు వస్తాయి. దరిద్రంతో బాధ పడవలి వస్తుంది. పాపాత్ములకే అంతా మేలు జరుగుతుంది. కాని ఇది తాత్కాలికం మాత్రమే. ధర్మార్గులకు చివరకు తగిన ప్రాయశ్చిత్తం తప్పదు. ఈ విషయాన్ని గ్రహించి, సజ్జనుడు ఎన్ని కష్టాలు వచ్చినా అధర్మానికి పాల్పడ కుండా ఉండాలి.

నస్త్రిక్యాం వేదనిందా చ
దేవతా నాంచ కుత్సనమ్,
ద్వేషం, దంభంచ మోనంచ
కోధం తైక్ష్యంచ వర్జయేత్.

భగవంతుడు లేడు వాదించడం, వేదాలను దేవతలను నిందించడం, ఎన్నటికీ కూడదు. అలాగే కోపం, ద్వేషం, డంబం —వీటిని విడిచి పెట్టాలి.

-రెంటాల

జడం - జీవం

జడం జీవం,
ఏమిటి భేదం?
జడం జడత్వ కారణంగా
స్తబ్ధమై ఉంటే,
జీవం చైతన్య కారణంగా
మిలమిల లాడుతుంది.
కర్మకు పతి కర్మ
అదే క్షణంలో ఉత్పన్నమైనా,
జడంలో పతి కర్మ
వెంటనే కనిపించగా,
జీవంలో పతి కర్మ
వెంటనే కనిపించక పోవచ్చు,
కర్మకు సమానంగా ఉండక
పోవచ్చు,
అయే ఆలస్యం చైతన్య
పటిమ పైన ఆధారపడుతుంది.
జడం పంచభూతాలకు లోబడి
సహజ క్షయం పొందుతే,
జీవం పంచభూతాల నెదిరించి
శతదా వృద్ధి పొందుతుంది.
జడం ప్రకృతి సూత్రాధీనమై
ఉంటే,
జీవం ప్రకృతి సూత్రాల
నధిగమించగల
జవం పెంపొందించుకొంటుంది.
జడం బానకు తడిసి చివికి
ఎండకెండి పగులుతే,
జీవం ఎండ వానల కతీతమై
ఉంటుంది.
జడంలో జడత్వాన్ని చీల్చుకొని
చైతన్యం ప్రవేశించి వ్యాపిస్తే,
జడమే జీవమవుతుంది;
జీవంలోని చైతన్యం
పలాయనం చిత్తగిస్తే
జీవమే జడమవుతుంది!

-వసంతరావు వేంకటరావు

పైన చల్లండి. పంటలు పెంచండి.
పైనచల్లడానికి చాలామంచి ఎరువు
స్పిక్ యూరియా

*మంత్రాలలాంటి తెల్లని స్ఫటికాలు
*అత్యధిక నత్రజని-46.2%
*చాలా తక్కువ బయూరెట్ 0.3% మాత్రమే
*ఆసియాలోకల్ల పెద్దదైన స్పిక్ ఫ్యాక్టరీలో తయారీ

SPIC

ఉత్తమమైన యూరియా కావాలా? స్పిక్ యూరియా కాని తీరండి.

వారఫలాలు

(13-11-77 నుండి 19-11-77 వరకు)

మేషం

వారం ప్రారంభంలో ప్రయాణ సూచనలు. ఆధ్యాత్మిక విషయాలలో—గోష్ఠులలో ఆసక్తి. బంధుమిత్రుల సమాగమం. వారం మధ్య నుండి బాధ్యతలు అధికం. వారాంతంలో ఆర్థిక ప్రోత్సాహం, వ్యవహారానుకూల్యం. స్థాన చలన సూచనలు.

వృషభం

వారం సగం వరకు అని రంగాలలో చికాకు. వృత్తిలో శ్రమ, త్రిప్పట. అకాల ఆహార విహారాలు. చికాకు. వోర్పు మంచిది. ప్రయాణా లుంటాయి. వారం చివర వ్యవహారాలలో జయం, వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం, సంఘ గౌరవం.

మిథునం

ముఖ్య వ్యవహారాలను వారం ముందు భాగంలోనే ముగించి బయట పడడం మంచిది. అందువల్ల రాబోయే కష్టనష్టాలు తగ్గుతాయి. బంధుమిత్రులతో విందులు, విలాసాలు. వృత్తిలో ప్రోత్సాహం. వారం మధ్య నుండి ప్రయాణాలు వద్దు. డబ్బు, వస్తువులు ఆరోగ్యంజాగ్రత్త! వాద వివాదాలు వద్దు. చికాకులు. వోర్పు మంచిది.

కర్కాటకం

వారం ప్రారంభంలో కార్యాలు నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలలోఆదాయం. వారం మధ్యనుండి మీ పరాక్రమాన్ని పరీక్షించే వారుంటారు. వివాదాలకు దిగవద్దు. అకాలంలో ఆహార, విహారాలవల్ల ఆరోగ్యం బాగుండదు. త్రిప్పట ప్రయాణం, నష్టం.

సింహం

వారం పూర్వార్థంలో వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరం. ప్రయత్నాలు అనుకూలిస్తాయి. విద్యా వైజ్ఞానిక విషయాలలో ఆసక్తి. శుభ—పుణ్య కార్యాలలో పాల్గొంటారు. వారం రెండవ భాగంలో కుటుంబ సమస్యలు, తొందరలు అధిక శ్రమ.

కన్య

యోగకాలం. వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధి. శత్రువుల పలాయనం. వ్యవహారాలు విజయవంత మవుతాయి. స్థిరాస్తి వృద్ధి, కార్యసిద్ధి. బంధు మిత్రులతో విందులు — గోష్ఠులు. నూతన కార్యాలు. వ్యాపారాలు ఆరంభించే సూచనలు. వస్తువులు, వస్త్రాలు మొదలయినవి కొంటారు.

తుల

వారం ప్రారంభంలో ప్రయత్నాలు, ఆలోచనలు కలిసి వస్తాయి. వృత్తి ఉద్యోగాలు యోగదాయకం. వారం మధ్యనుండి కుటుంబ సమస్యలు. అధిక శ్రమ. బంధుమిత్రుల సమస్యలు. ఓర్పు చూపండి. వారాంతంలో ఆధ్యాత్మిక విషయాసక్తి. భౌతిక విషయాలపై విరక్తి.

వృశ్చికం

వారం ప్రారంభంలో కుటుంబంలో సుఖశాంతులు. బంధుమిత్రులతో విందులు విలాసాలు. మంచి మాటలతో కార్యసాధన. వృత్తిలో ఆదాయం. వారం మధ్యనుండి తొందరలు. సహచరుల సమస్యలు. స్థిరాస్తి విషయాలలో స్పర్థలు. గృహ సమస్యలు, సుఖ శాంతులపై తాపత్రయం.

ధనుస్సు

వారం ప్రారంభంలోగాని, చివరి భాగంలో గాని ముఖ్య వ్యవహారాలను కార్యక్రమాలను నిర్వహిస్తే తగిన ఫలితం. వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం. బంధుమిత్రులతో శుభ, పుణ్య కార్యాలలో ఆసక్తి. వారం మధ్యలో వృత్తి, లేక నివాసంలో మార్పులు, చేర్పులు, స్థాన చలన సూచనలు. కుటుంబసమస్యలు, వాగ్వాదాలు సంభవం. మౌనం మంచిది.

మకరం

వారారంభంలో ప్రయాణ తొందరలు, శుభ పుణ్యకార్యాలకు వస్తువులు, వస్త్రాలు మొదలయిన వాటికి అధిక వ్యయం. వారం మధ్య నుండి పట్టుదలలు, కోపతాపాలు. వృత్తిలో శ్రమ,చికాకు. కుటుంబసమస్యలు ఆరోగ్య సమస్యలు. నేర్పుగా వ్యవహరించడం మంచిది

కుంభం

వారం ప్రారంభంలోను, చివరిభాగంలోను ఏ పని తలపెట్టినా, ఏ వ్యవహారం చేపట్టినా విజయం. వృత్తిలో అభివృద్ధి సంఘంలో పలుకుబడి. అధికారుల ఆదరణ. డబ్బు అందుతుంది. శుభవార్తలు. వారం మధ్యలో ప్రయాణాలు వద్దు. త్రిప్పట, ఆరోగ్యలోపం. చోరభయం.

మీనం

వారం పూర్వార్థంలో కార్యక్రమాలు అనుకూలం. వ్యవహారాలు విజయవంతం వృత్తి వ్యాపారాలలో లాభసాటి. శుభ పుణ్య కార్యాలలో పాల్గొంటారు. సంఘకార్యాలలో శ్రద్ధ. పలుకుబడి వృద్ధి. వారం చివరి భాగంలో ప్రయాణాలు వద్దు. వ్యయి ప్రయాసలు.

-తాడ్యేటి భానుమూర్తి